


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

ఆదివారం జనవరి 07,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుమార్గశిర మాసం - బహళ పక్షంతిథి:ఏకాదశి రా9.14 వరకువారం:ఆదివారం (భానువాసరే)నక్షత్రం:విశాఖ రా7.19 వరకు యోగం:శూలం రా2.51 వరకు కరణం:బవ ఉ9.01 వరక తదుపరి బాలువ రా9.14 వరకువర్జ్యం:రా11.25 - 1.03దుర్ముహూర్తము:సా4.07 - 4.52అమృతకాలం:ఉ10.08 - 11.48 రాహుకాలం:సా4.30 - 6.00 యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 110 వైఎస్ఆర్/కడప ఆదివారం 07 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 110 YSR/KADAPA Sunday, 07 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# జపాన్ భూకంపం..

### కిషిదాకు ప్రధాని మోదీ లేఖ!

దిల్లీ: జనవరి 06 (తరణం బ్యూరో)భారీ భూకంపం తో ఇటీవల జపాన్ పశ్చిమ తీరం వణికిపోయింది. 7.6 తీవ్రతతో 'నోటో' సమీపంలో సంభవించిన ప్రకృతి విపత్తు ధాటికి అనేక ఇళ్లు, ఇతర భవనాలు నేలమట్టమయ్యాయి.ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భూకంపం వల్ల నష్టపోయిన జపాన్‌తోపాటు అక్కడి ప్రజలకు భారత్ తరఫున సంఘీభావం తెలుపుతూ ఆ దేశ ప్రధాని కిషిదా కు లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామిగా జపాన్‌తో తన అనుబంధాన్ని భారత్ విలువైనదిగా పరిగణిస్తుందని ప్రధాని మోదీ లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్ర వేదనకు లోనయ్యానని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రస్తుత విపత్కర సమయంలో భారత్ తరఫున సాధ్యమైన మేర సాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.జపాన్ భూకంపంలో 242 మంది ఆచూకీ గల్లంతు..!ఇటీవలి భూకంపానికి జపాన్‌లో ఇప్పటివరకు 92 మంది మృతి చెందారు. 240 మందికిపైగా పౌరుల ఆచూకీ లభించాల్సి ఉంది. సహాయక చర్యల్లో పాల్గొనే సిబ్బంది సంఖ్యను అధికారులు రెట్టింపు చేసి, 4,600కు పెంచారని



స్థానిక వార్తాసంస్థలు తెలిపాయి. బాధితులను ఆదుకోవడంలో ఎటువంటి అవకాశాలను వదిలేయవద్దని, చివరి వరకు ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులకు ప్రధాని కిషిదా ఆదేశించారు

# చేనేత కార్మికుడి కానుక..

### సీఎం జగన్ అభినందనలు



తాడేపల్లి: జనవరి 06 (తరణం బ్యూరో)ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అరుదైన కానుక అందింది. వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ది అందని అర్హులకు..లబ్ది చేకూర్చే కార్యక్రమంలో సీఎం జగన్‌కి మంగళగిరికి చేనేత కార్మికుడు మురుగుడు నాగరాజు పట్టు వస్త్రాలు అందించారు.తాను స్వయంగా నేసిన చేనేత చీరను సీఎం జగన్ చేతికి అందించారు. ఈ కానుకను ముఖ్యమంత్రి సతీమణి వైఎస్ భారతికి అందించాలని నాగరాజు కోరారు. ఈ సందర్భంగా నాగరాజు నైపుణ్యాన్ని చూసి సీఎం జగన్ అభినందించారు.

# అయోధ్యకు లక్ష శ్రీవారి లడ్డూలు

### ఫిబ్రవరి 3 నుంచి తిరుమలలో ధార్మిక సదస్సుమిల్లర్ల నుంచి బియ్యం కొనుగోలు ప్రారంభించాం

### తితిదే ఈవో ఏవీ ధర్మారెడ్డి

తిరుమల, జనవరి 06 (తరణం బ్యూరో) అయోధ్యలో ఈ నెల 22న శ్రీరామచంద్రులవారి విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు 25 గ్రాముల బరువుగల లక్ష లడ్డూలను శ్రీవారి ప్రసాదంగా అందించనున్నట్లు తితిదే ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు.స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమం శుక్రవారం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడారు. ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు తిరుమలలో దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులు, ధార్మిక సంస్థల ప్రతినిధులతో సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలిపిరి సప్తగోప్రదక్షిణ మందిరంలో జరిగే శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమంలో పాల్గొనే భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నామని, రూ.300 టికెట్లపై ఇప్పటికే దర్శించుకుంటున్నట్లు తెలిపారు.శ్రీవారి భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలను అందించడంలో భాగంగా గత నెల 10 నుంచి మిల్లర్ల వద్ద బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, ప్రతిరోజూ 15 టన్నుల బియ్యాన్ని తితిదే వినియోగిస్తోందన్నారు. ధనుర్మాస కార్యక్రమాల ముగింపులో భాగంగా ఈనెల 15న తిరుపతిలోని పరిపాలన భవనం ప్రాంగణంలో శ్రీ గోదా కల్యాణం వైభవంగా నిర్వహిస్తామన్నారు. శ్రీవారి



భక్తులు తితిదే పేరిట ఉన్న నకిలీ వెబ్‌సైట్లతో మోసపోకుండా తితిదే లో మాత్రమే బుక్ చేసుకోవాలని కోరారు. శ్రీవారిని డిసెంబర్‌లో 19.16 లక్షల మంది దర్శించుకోగా హుండీ కానుకలు రూ.116.73 కోట్లు లభించినట్లు చెప్పారు. శ్రీవారి లడ్డూలను 1.46 కోట్లు విక్రయించగా అన్నప్రసాదాలు 40.77లక్షల మంది స్వీకరించారన్నారు. కార్యక్రమంలో జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ2 జగదీశ్వర్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కనిగిరిలో 'అన్న క్యాంటీన్' పరిశీలించిన చంద్రబాబు



కనిగిరి:జనవరి 06 (తరణం బ్యూరో) ప్రకాశం జిల్లా కనిగిరిలో తెదేపా అధినేత చంద్రబాబు రెండోరోజు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కనిగిరి పార్టీ కార్యాలయం పక్కన ఏడాదిగా ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను ఆయన పరిశీలించారు.ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరించి, స్వయంగా భోజనాలు వడ్డించారు. కార్యకర్తలు, అభిమానులతో ఫొటోలు దిగి ఉత్సాహపరిచారు. అలాగే పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు. వైకాపాకు చెందిన పలువురు నాయకులకు పార్టీ కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు. జిల్లాకు చెందిన పలువురు తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ముందు మళ్లీ హింస.

### . రైలుకు నిప్పు



ఢాకా: జనవరి 06 (తరణం బ్యూరో)మరికొద్ది గంటల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న బంగ్లాదేశ్ లో మరోసారి హింస చెలరేగింది. ప్రయాణికుల రైలుకు దుండగులు నిప్పు పెట్టారు.ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. జనవరి 7న దేశవ్యాప్తంగా ఎన్నికలు జరగనున్న వేళ.. ఈ ఘటన చోటుచేసుకోవడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది.శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భారత్ సరిహద్దుల్లో ఉన్న బెనాపోల్ పట్టణం నుంచి బయల్దేరిన బెనాపోల్ ఎక్స్‌ప్రెస్.. ఢాకాలోని కమలాపూర్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుండగా దుండగులు దాడి చేశారు. నాలుగు బోగీలకు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో నలుగురు ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఘటన సమయంలో రైల్లో దాదాపు 300 మంది ప్రయాణికులున్నారు. వీరిలో అత్యధికులు ఎన్నికల కోసం భారత్ నుంచి స్వస్థలాలకు తిరిగొస్తున్నవారేనని రైల్వే అధికారులు వెల్లడించారు.ఘటనపై దేశ ప్రధాని షేక్ హసీనా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అటు దేశ ప్రధాన ప్రతిపక్షమైన బీఎన్‌పీ పార్టీ కూడా దీన్ని తీవ్రంగా ఖండించింది. ఈ విధ్వంసం కచ్చితంగా కుట్రపూరిత చర్యేనని, దీనిపై ఐరాస పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది. గత డిసెంబరులోనూ బంగ్లాదేశ్‌లో రైలుకు దుండగులు నిప్పు పెట్టిన సంగతి తెలిసిందే.బంగ్లాదేశ్‌లో జనవరి 7న పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. వీటిని పర్యవేక్షించేందుకు దాదాపు 120 మంది విదేశీ పరిశీలకులు ఇప్పటికే ఢాకా చేరుకున్నారు. వీరిలో భారత ఎన్నికల కమిషన్ నుంచి ముగ్గురు ప్రతినిధులు కూడా ఉన్నారు. ఇక, ఎన్నికలు జరిగే వరకు ఏ పార్టీకీ సంబంధం లేని ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని 'బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ' (బీఎన్‌పీ) డిమాండ్ చేయగా.. షేక్ హసీనా ప్రభుత్వం అందుకు తిరస్కరించింది. దీంతో పార్లమెంట్ ఎన్నికలను బీఎన్‌పీ బహిష్కరించింది. ఈ క్రమంలోనే ప్రస్తుత ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ వరసగా నాలుగోసారి విజయం సాధించడం లాంఛనమే అనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# ఢిల్లీ విమానాశ్రయం వద్ద భారీ క్రేన్..

### ప్రమాదంలో పడ్డ విమానాలు



ఢిల్లీ: జనవరి 06 (తరణం బ్యూరో)నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు విధినిర్వహణలో భాగంగా చేసిన ఓ పని వేలాది మంది ప్రయాణికుల ప్రాణాలను రిస్క్‌లో పడేసిందిరోడ్డు నిర్మాణం కోసం ఢిల్లీ ఎయిర్‌పోర్టులోని 11ఆర్ రన్‌వే సమీపంలో ఉంచిన ఒక పొడవాటి క్రెయిన్ కారణంగా విమానాలకు ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్(ఐఎల్ఎస్) సిగ్నల్ అందలేదు. ఎయిర్‌పోర్టు వద్ద దట్టంగా పొగమంచు ఏర్పడినపుడు విమానాలకు విజిబిలిటీ పూర్తిగా తగ్గుతుంది. ఇలాంటి సందర్భాల్లో వాటి సేఫ్ ల్యాండింగ్‌కు ఐఎల్ఎస్ సిగ్నల్ నావిగేషన్ ఉపయోగపడుతుంది.ఈ విషయం వారం తర్వాత అధికారుల దృష్టికి రావడంతో వారు కంగారుపడ్డారు. క్రేన్ కారణంగా సిగ్నల్ సరిగా అందకపోవడంతో 100 దాకా విమానాలు గత వారం ఆలస్యంగా ల్యాండ్ అవడమే కాకుండా కొన్ని విమానాలను ఏకంగా మళ్లించే పరిస్థితి ఏర్పడిందని అధికారులు నిర్ధారించారు. 'ఐఎల్ఎస్ సిగ్నల్‌లో అంతరాయం వల్ల కొన్ని విమానాలు రన్‌వే సెంటర్ లైన్ నుంచి 10 నుంచి 20 ఫీట్ల దూరం పక్కకు ల్యాండ్ అయ్యాయి'అని ఎయిర్‌పోర్టు అధికారి ఒకరు తెలిపారు.అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఎయిర్‌పోర్టు అధికారులు విమానాల ల్యాండింగ్‌కు అనుమతించకుండా ఉండాల్సిందని నిపుణులు అంటున్నారు. ఢిల్లీ-జైపూర్ నేషనల్ హైవేకు అనుసంధానించే అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్డును ఢిల్లీ ఎయిర్‌పోర్టు పక్కనే నేషనల్ హైవే అథారిటీ నిర్మిస్తోంది. ఈ నిర్మాణంలో భాగంగానే ఎన్‌హెచ్‌ఏఐ భారీ క్రేన్‌ను వినియోగించింది.

07.01_Thur-Tharanam 1-8.qxd 1/6/2024 7:28 PM Page 2



# అయోధ్య శ్రీ రాముని స్పర్శిత అక్షింతలు ఇంటింటికీ పంపిణీ




(అనకాపల్లి.జనవరి06, తరణం ప్రతినిధి)అయోధ్య నుంచి వచ్చిన రామ స్పర్శిత అక్షింతలు శనివారం రామన్నపాలెం రామాలయంలో గ్రామ సర్పంచ్ ధర్మిమిరెడ్డి డ్రీమ్స్ నాయుడు మరియు ధర్మిరెడ్డి రాము గార్ల ఆధ్వర్యంలో ధర్మరక్షా సమితి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సమావేశం లో "సమరసతా సేవా ఫౌండేషన్" సంయోజకులు బివి రమణ ఈ అక్షింతల పవిత్రత నిబంధనలు తెలియజేస్తూ 22,వ తేదీ న సాయంత్రం ఇంటివద్ద పూజ గదిలో రెండు దీపాలు గుమ్మానికి ఇరువైపులా రెండు దీపాలు తులసి కోట దగ్గర ఒక దీపం వెలిగించి ఇంటిల్లిపాది అక్షింతలను తలపై వేసుకోవాలని తెలియజేశారు.అనంతరం శ్రీరామ్ జై రామ్ జై జై రామ్ అనే మంత్రాన్ని జపిస్తూ హనుమాన్ జెండాలతో కలశంతో ప్రతి ఇంటి కి అయోధ్య తీర్థక్షేత్ర యొక్క గ్రామ ధర్మరక్షా సమితి సభ్యులు ఇంటింటికి వెళ్లి పవిత్ర అక్షంతలు,చిత్రపటం, హనుమాన్ జండా మరియు కరపత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో"సమరసతా సేవా ఫౌండేషన్" యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, మునగపాక మహిళా కన్వీనర్ పెంటకోట ఆదిజ్యోతి,ధర్మరక్షా సమితి సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 17 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు.

### అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.




మదనపల్లి జనవరి 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 17 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. శని వారం మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో 17 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసి, వారికి వైద్యుల సలహాలు, సూచనలు అందించి అవసరమైన మందుల ఇచ్చి తిరిగి విజన్ పరీక్షలు పూర్తి చేసిన అనంతరం వారిని వారి ఇండ్లకు పంపడం జరిగిందని అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. ముఖ్యం గా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కంటి చూపు మంద గించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి లయన్స్ క్లబ్ అండగా నిలుస్తుందన్నారు. ఇందుకోసం మదనపల్లె లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా కంటి పరీక్షా శిబిరాలను ఏర్పాటు చేసి కంటి లో శుక్లము ఉన్న వారిని గుర్తించడం జరుగుతుందని చెప్పారు. అలా గుర్తించిన వారికి మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేసి కంటి వెలుగును ప్రసాదించడం తో పాటు వారి కుటుంబాలకు భరోసా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఎంజెఎఫ్, వీఆర్వో లయన్ గౌతమ్ రెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపులో రహదారి శుభ్రం




అన్నమయ్య జనవరి 6( తరణం బ్యూరో) ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవరోజు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలంలో దత్తత గ్రామమైన నీలం వాండ్ల పల్లిలో పిచ్చిగుంట్ల వాళ్ల పల్లి పోయే రహదారికి ఇరువైపులా ఉన్న కంప చెట్లను ముళ్ళ పొదలను తొలగించి రహదారిని శుభ్రం చేయడం జరిగినది. అనంతరం వాలంటీర్లకు భోజనాన్ని తయారుచేసి వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీ. రఘురామయ్య, అధ్యాపకులు భాస్కర్ శ్రీనివాసులు శెట్టి రామనారాయణరెడ్డి ప్రసాద్ రమేష్ రాజు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేతగాని వ్యక్తికి టికెట్ కేటాయించడం వైసీపీ కి సిగ్గుచేటు

### మేడా హయాంలో జరిగిన అభివృద్ధి ఏంటి

### టిడిపి నేత మేడా విజయ శేఖర్ రెడ్డి

రాజంపేట. జనవరి. 6 (తరణం ప్రతినిధి)అభివృద్ధి చేతగాని నాయకుడు మేడా మల్లికార్జున రెడ్డికి టికెట్టు కేటాయించడం వైసిపికి సిగ్గుచేటు కాదా అని రాజంపేట నియోజకవర్గం టీడీపీ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం రాజంపేట బైపాస్ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి తన హయాంలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. వైద్య కళాశాల తీసుకురాలేక పోయారని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా ప్రతి పార్లమెంటు కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా చేస్తామన్న హామీని కూడా మల్లికార్జున రెడ్డి నెరవేర్చలేకపోయారని అన్నారు. ఇటీవల ఒంటిమిట్ట మండలంలో ఓ సమావేశంలో మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ నిధులు లేక రాజంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయామని చెప్పడం హాస్యాస్పదమని, జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన రూ 11 లక్షల కోట్ల అప్పులో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి కనీసం 11 కోట్లు అయినా ఖర్చు చేశారా అని ప్రశ్నించారు. ఇసుక దోపిడీ కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 43 మంది జల సమాధి అయ్యి సర్వం కోల్పోయిన పరివాహక ప్రాంత ప్రజలకు ఈనాటికీ న్యాయం చేయలేకపోతున్నారని, అలాంటి నేతకు డబ్బుల సంచులు తీసుకొని టికెట్ ఇవ్వడం సరికాదని ఆరోపించారు.ఈ




కార్యక్రమంలో రాజంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్, మిట్టమీద పల్లి ఎంపీటీసీ సురేష్, తెలుగు యువత అసెంబ్లీ అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, తెలుగు యువత ఉపాధ్యక్షులు, చినేపల్లి హరీష్ కుమార్, బద్దిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మైనార్టీ నాయకులు అల్లి, టిడిపి దళిత నాయకులు సాతపల్లి వెంకీ, ఎల్లంరాజుపల్లి శ్రీనివాసులరెడ్డి, చుక్క కొండయ్య, టిడిపి దళిత నాయకులు మంగళపూరి కొండయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# కోట్లాది ప్రజల గుండెచప్పుడు "జగనన్న"

### అవ్వతాతలకు "టెన్షన్ లేని పెన్షన్"

### పెన్షన్లు పంపిణీ ఉత్సవం"లో ఎమ్మెల్యే వాసుపల్లి

(విశాఖపట్నం.జనవరి06, తరణం ప్రతినిధి)పెన్షన్ పెరిగింది... ధైర్యం పెరిగింది.అవ్వ తాతలకు రూ. 3000 పెంచి టెన్షన్ లేకుండా ఇంటి వద్దకే వాలంటరీలతో పంపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందనీ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.దక్షిణం నియోజకవర్గం పరిధి 35వ వార్డులో శ్రీ సైళాడ పైడితల్లి నాయుడు కల్యాణ మండపంలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం శనివారం నిర్వహించారు.కోట్లాది ప్రజల గుండెచప్పుడు విన్న నేతగా వాలంటరీ వ్యవస్థను ప్రణాళికగా వేశారన్నారు.గత ప్రభుత్వంలో చాలీచాలని పెన్షన్లు అవ్వతాతలకు నానా అవస్థలు పెట్టి క్యూలో ఉంటే వస్తాదో రాదో అన్న టెన్షన్ ఉండేది అన్నారు.కానీ నేడు జగనన్న పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నెలకు 2000 కోట్లు కాగా దాదాపు ఈ ఐదేళ్లలో లక్ష కోట్లు రూపాయలు పెన్షన్ కు ఖర్చు చేశారని ఎమ్మెల్యే వాసుపల్లి అన్నారు.జగన్ మళ్లీ సి.ఎం అవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు.జగన్ పాలన శ్రీరామ రాజ్యం తలపిస్తుందన్నారు. ప్రజల సేవే ఆనందంగా జగన్ భావిస్తున్న జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు,నియోజక వర్గంలో ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థిక సాయం చేస్తున్నాను.. దక్షిణ నియోజక వర్గంలో టిడ్కో 4640 ఇళ్లు నిర్మాణం పూర్తియి త్వరలో లబ్ధిదారులు అందజేయనున్నారు. ఆ పండుగా కూడా చేసుకుందామని,అందరికీ ఇళ్ళ తాళాలు అందజేసే ప్రక్రియ త్వరలో మొదలవుతుందని చెప్పారు. టీడీపీ జనసేన నేతల కల్లబొల్లి మాటలు నమ్మొద్దనీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హితువు పలికారు,ఈ కార్యక్రమంలో జోనల్



కమిషనర్-4 కే శివప్రసాద్, ఏపీడీ పుణ్యవతి, కార్పొరేటర్లు కోడిగుడ్ల పూర్ణిమ, తోట పద్మావతి,మండల ప్రెసిడెంట్స్ పీతల వాసు,బాపు ఆనంద్ %౦% శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం,వార్డు అధ్యక్షులు కనక రెడ్డి,మూలే రామిరెడ్డి,క్లస్టర్ ఇంచార్జెస్ రామానంద్, సనపల రవీంద్ర, సిటీ సెక్రటరీ ఆదివిష్ణు,సుబ్రహ్మణ్యం, బోణి దేవా,ముజేబుఖాన్, కోరాడ, బెవర,ఖాజావల్లి, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి అరాచక పాలన ను అంతమొందించేందుకు అందరూ కదలి రావాలి

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

రాజంపేట. జనవరి .6 (తరణం ప్రతినిధి)వైసిపి అరాచక పాలనను అంతమొందించేందుకు, రాష్ట్రాన్ని సైకో జగన్ నుంచి కాపాడు కునేందుకు టిడిపి రాష్ట్రంలోని 22 పార్లమెంటు స్థానాల్లో ఈనెల 29 వరకు చేపట్టనున్న రా కదలి రా అనే కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన నాయకులు మేధావులు భారీ ఎత్తున హాజరై ప్రజలను, ఓటర్లను చైతన్యవంతులు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పిలుపునిచ్చారు. శనివారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ లో ఉన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కులాల పేరుతో జగన్ రెడ్డి ప్రజలను విడగొట్టి మళ్ళీ సీఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నాడని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని, ప్రభుత్వ ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారని, బీసీలు ఎస్సీలు ఎస్టీలు దగాపడ్డారని, చివరకు మన అక్క చెల్లెమ్మలకు మాన ప్రాణాలకు ఈ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు.అంతేకాకుండా బీసీలు, మైనార్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్థానికంగా ఉన్న వైఎస్సార్సీపీ రాజకీయ నాయకులు ఆక్రమిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా వక్ఫ్బోర్డుకు చెందిన 30 వేల ఎకరాల భూమిని వైసిపి నాయకులు కబ్జా చేశారని దీని విలువ దాదాపు 50 వేల కోట్ల వరకు ఉంటుందని తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో 26 మందికి పైగా బీసీలు హత్యకు గురయ్యారని, 650 మంది నాయకులపై తప్పుడు కేసులు పెట్టారని,



అదేవిధంగా వైసీపీ నాయకుల అన్యాయాలను అక్రమాలను ప్రశ్నించిన, ఎదురు తిరిగిన వారి అందరిపై తప్పుడు కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు.అదేవిధంగా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, రాష్ట్రంలో సర్పంచులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఈ సైకో రెడ్డి తీసుకొచ్చారని ఆరోపించారు. గ్రామాల్లో ఆర్థిక సంఘం నిధులు పక్కదారి మళ్లించి రహదారులతోపాటు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారని ఆరోపించారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓట్లు వేసి సీఎం ను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పథాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వై ఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం

### అత్తింజేరి శ్రీనాథ్

రాజంపేట. జనవరి. 6 (తరణం ప్రతినిధి)దివంగతనేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వై ఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అని, పీసీసీ కార్యవర్గ సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్ అన్నారు.శనివారం రాజంపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాతూ ఆంధ్రప్రదేశ్ లో వై ఎస్ షర్మిల నేతృత్వం కాంగ్రెస్ పార్టీ కి పునర్ వైభవం వస్తుంద న్నారు.వై ఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషం గా ఉంది అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగి ప్రభుత్వంన్ని ఏర్పాటు చేసేందుకు ముఖ్య పాత్ర వహిస్తుంది అని తెలిపారు.రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి గా చూడాలని వై ఎస్ రాజశేఖర్ రెడ్డికి కోరిక ఉండేదని ఆ కోరికను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీతో కలసి పని చేయాలని వై ఎస్ షర్మిమ్మ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాం అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, విభజన, హామీలు నెరవేరాలంటే కేంద్రంలో మరియు రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా వస్తేనే ఇక్కడ ఉ



న్న యువత కు విద్యార్థులుకు ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయని అక్షేపించారు.ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీకాంత్, డీసీసీ కార్యదర్శి లింగం నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు పందు రంగయ్య, వెంకటేష్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మహారాజ శ్యామల చండీహోమం.

### హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు.
### తెదేపా నేత కట్టా దొరస్వామి నాయుడు.

మదనపల్లె జనవరి 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, తద్వారా నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తంబళ్లపల్లె నియోజకవర్గం తెదేపా కట్టా దొరస్వామి నాయుడు అధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు శ్రీదశ మహావిద్య సమేత మహారాజ శ్యామల, చండీహోమం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులుపాటు జరిగే ఈ హోమానికి తొలి రోజైన శనివారం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, టిడిపి నాయకులు ఆర్.జె వెంకటేష్, నాదెండ్ల విద్యాసాగర్, జోళపాలెం భవాని ప్రసాద్, నాగూర్ వలి, పఠాన్ ఖాదర్ ఖాన్, పూల మురళి, రాటకొండ మధుబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ, ప్రణయ్, శ్రీరాములు, బండి అమర, ప్రభాకర్, మోహన్ రెడ్డి, ఆలం వలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కట్టా దొరస్వామి నాయుడు జరిపిస్తున్న మహారాజ శ్యామల చండీ హోమం ఎంతో అద్భుతంగా జరుగుతోందన్నారు. ఈ యాగం ద్వారా తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరుతుందన్నారు. అనంతరం కట్టా దొరస్వామి నాయుడు మాట్లాడుతూ పార్టీ అదినేత నారా చంద్రబాబు నాయుడుని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తన సంకల్పమన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ హోమంతో పార్టీకి ఎంతో మంచి జరుగుతుందన్నారు. వేద పండితులు





ఎంతో శాస్త్రోక్తంగా ఈ హోమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ హోమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

# కోట్లు రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం గండి..

### కోట్లు రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం గండి..
### అక్రమ మైనింగ్ వారి నుండి టన్ను కు
### 7000 రూపాయలు వసూలు చేస్తున్న ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు..
### వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జి ఎస్ ఎస్ ఆర్ నాయుడు..






నెల్లూరు జనవరి 6(తరణం బ్యూరో )సైదాపురం మండలంలో అక్రమ మైనింగ్ యధేచ్ఛగా సాగుతోందని, వైకాపా నాయకులు,ఎమ్మెల్యేలు అక్రమాలకు పాల్పడుతున్నారని వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్ చార్జి ఎస్.ఎస్.ఆర్ నాయుడు ఆరోపించారు. సైదాపురంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...టన్నుకు ఏడు వేల రూపాయల వంతున వసూలు చేస్తూ అక్రమ సంపాదనను తాడేపల్లి ప్యాలెస్ కు పంపుతున్నా రని, నేతలు లెక్కలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సైదాపురం మండలంలో వనరులు ధ్వంసం చేస్తున్నారు. రోడ్డుపై వాహనాలు భారీ ఎత్తున తిరగడంతో ఇళ్లల్లోకి, దుకాణాల్లో దుమ్ము దులిచేరి, అనారోగ్యానికి గురవుతున్నారని సైదాపురం ప్రజలు నాయకులు దృష్టికి తీసుకువచ్చారని ఆరోపించారు. వైసిపి నాయకులు కు ఎన్నిసార్లు చెప్పినా, ఆందోళన చేపట్టినప్పటికీ వాళ్ల తీరు మార్చుకోవడం లేదు, టన్నుకు 7000 రూపాయలు వంతెన వసూలు చేస్తున్నారు. ఒక వాహనానికి 40 టన్నులు 2,80,000 నగదు ని వైసిపి నాయకులు నగదును వసూలు చేస్తున్నారు.ప్రభుత్వానికి 375రూపాయలు చలానా చెల్లిస్తున్నారు. మిగతా డబ్బులు వైసిపి నాయకులు దోచుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా సైదాపురం దేగపూడి రోజుకి 40,50 వాహనాలు తెల్ల ఖనిజాన్ని తరలిస్తున్నారు. రెండు కోట్ల 80 లక్షలు ఎమ్మెల్యేలు, వై పాక వెంకటగిరి ఇంచార్జి తాడేపల్లి ప్యాలెస్ కు పంపిస్తున్నారని వైసీపీ నాయకులు చెప్పుకుంటున్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు చాంద్ ఖాసిం. నాయకులు బీ. ఆర్ రమణయఉ.వెంకట సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్ పంపిణీ..

### వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి
### ఎస్ ఎస్ ఆర్ నాయుడు..
### ఎంపీడీవో వెంకటేశ్వర్లు.



నెల్లూరు జనవరి 6(తరణం బ్యూరో )కేంద్రం అమలుచేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకుంటోందని, ప్రజలు గుర్తించాలని బీజేపీ వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జి ఎస్.ఎస్.ఆర్ నాయుడు సూచించారు. సైదాపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో భారత్ వికాస్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లు, ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు.అలాగే వ్యవసాయ రైతులకు మందు పిచికారీ చేసే పనిముట్లు అందజేశారు.కేంద్ర



ప్రభుత్వం అమలుచేస్తున్న పదకాలు వంటివాటిపై వాహనంద్వారా వీడియో ప్రదర్శించి ప్రజలు,రైతులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బీజేపీ వెంకటగిరి నియోజక వర్గ ఇన్ చార్జి ఎస్.ఎస్.ఆర్ నాయుడు మాట్లాడుతూ... పేదలకోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు.కేంద్రం అమలుచేస్తున్న పథకాలు ప్రజల్లోకి వెళ్ళడం లేదని, ఆ పదకాలను తమ పదకాలుగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటూ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు చూస్తోందన్నారు. కేంద్రం అమలుచేస్తున్న పదకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్పంచి శారద, ఎపిఎం రాధ, వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి,డాక్టర్ జనార్ధన్,గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పార్ధ సారది, బీజేపీ మండల అధ్యకుడు చాంద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ రూ.3 వేలకు పెంపుతో అవ్వాతాతలకు ముందస్తు సంక్రాంతి.

### 22 వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం.



మదనపల్లె జనవరి 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంపుతో అవ్వాతాతలు ముందస్తు సంక్రాంతి వచ్చిందని మదనపల్లె మునిసిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం కితాబు నిచ్చారు. ఈ సందర్భంగా శనివారం వార్డు పరిధిలోని పెంచిన పెన్షన్లతోపాటు నూతన పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముబీనా సలీం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కితాబునిచ్చారు. చెప్పిన మాట ప్రకారం రూ.3 వేలకు పెంచారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త పెన్షన్లను మంజూరు చేశారన్నారు. అదేవిధంగా నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. తెలుగుదేశం పార్టీ బూటకపు హామీలను చూసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగడంతో వార్డులో అపరశుభ్రతను తొలగించి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పరచడానికి ముబీనా సలీం కూలీల ద్వారా పారిశుధ్య పనులను నిర్వహించడం జరిగింది. అలాగే నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో వుంటూ వారి శ్రేయస్సుకు కృషి చేస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మూడు వేల పెన్షన్ కానుక పంపిణీ.

### జగనన్న హామీ నేరవర్చడం పై అవ్వతాతల్లో ఆనందం.
### అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మెన్
### ఎస్. ఏ. కరీముల్లా.

మదనపల్లి జనవరి 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ కి కట్టుబడి ప్రతిష్టాత్మకంగా అవ్వతాతలకు జనవరి నెల నుండి ఇస్తున్న 3వేల రూపాయలు పెన్షన్ కానుక ను మదనపల్లి పట్టణం 14వ వార్డు నందు శనివారం ఉదయం నుంచే అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా పంపిణి చేశారు. ఈ నెల పెన్షన్ పంపిణి ఆలస్యం కావడంతో లబ్ధిదారులకు త్వరగా ఇవ్వాలని తెల్ల వారక ముందు నుండే 14 వ వార్డులో వాలంటీర్లు సహాయంతో స్వయంగా పర్యవేక్షిస్తూ పెన్షన్లు పంపిణీ చేశారు. అదే విధంగా నూతనంగా మంజూరైన పెన్షన్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్సీపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. అంతేకాకుండా గతంలో అర్హత ఉండి ఎవరికైనా రాని పక్షంలో తిరిగి వారికి అందజేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అవ్వ తాతలకు



మూడు వేల రూపాయలు పెన్షన్ అందించి తన విశ్వసనీయతను చాటు కున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వెల్లడించారు. కావున లబ్ధి దారులందరూ రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి అండగా నిలిచి ముఖ్యమంత్రి ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రమా దేవి, మెడికల్ స్టోర్ సత్య నారాయణ మరియు వార్డు ప్రజలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆరాధనోత్సవాల్లో పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, జనవరి 06(తరణం విలేఖరి) : టీటీడీ మాజీ చైర్మన్ , మైదుకూరు తెదేపా ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మరియు జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో జరుగుతున్న ఈశ్వరి దేవి ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం పుట్టా సుధాకర్ యాదవ్ ను పలువురు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మిల్లు శ్రీను, పుట్టా ప్రభాకర్, పూజ శివ యాదవ్, సన్నపురి శ్రీను తో సహా తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ ను ఢీ కొట్టడంతో రామయ్య అనే వ్యక్తి మృతి..

నెల్లూరు జనవరి 6(తరణం బ్యూరో )మనుబోలు మండలంలోని క్రిష్ణపట్నం పోర్టు రోడ్డు ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది.మోటారు సైకిల్ ను లారీ ఢీ కొనడంతో కురుగొండ రామయ్య అనే వ్యక్తి మృతి చెందాడు.ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇడిమేపల్లి గ్రామానికి చెందిన కురుగొండ రామయ్య అనే వ్యక్తి మోటారు సైకిల్ పై గూడూరు వైపు వెళుతున్నారు.అదే సమయంలో అదే మార్గంలో వెళుతున్న లారీ...మనుబోలు మండలంలోని రామదాసు సత్రం-క్రిష్ణపట్నం పోర్టు రోడ్డువద్ద మోటారు సైకిల్ ను ఢీకొంది.ఈ ప్రమాదంలో కురుగొండ రామయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు.ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారయ్యాడు.ఈ మేరకు మృత దేహాన్ని శవపంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆరాధనోత్సవాల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



బ్రహ్మంగారి మఠం, జనవరి 06(తరణం విలేఖరి) : మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు లతో కలిసి శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి సారె, పసుపు కుంకం సమర్పించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న ఆరాధన గురుపూజ మహోత్సవాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కుమారుడు నాగిరెడ్డి, జడ్పీటీసీ రామగోవింద రెడ్డి , ఎంపీపీ వీర నారాయణ రెడ్డి , ఎంపీడీవో వెంగముని రెడ్డి తో సహా మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు ఇవ్వనందుకు విద్యుత్ ఉద్యోగుల నిరసన ..

### సిఐ టి యు



కడప జనవరి 6 (తరణం విలేకరి)రాష్ట్ర కమిటి భాగంగా పిలుపులో భాగంగా కడప జిల్లా మైదుకూరు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 6 తారీకు వచ్చినను జీతాలు ఇవ్వనందుకు విద్యుత్ ఉద్యోగుల నిరసన కార్యక్రమం.లో మైదుకూరు డివిజన్లోని విద్యుత్ కార్మికులు ఇప్పటివరకు జీతాలు ఇవ్వనందున యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు,) ఆధ్వర్యంలో మైదుకూరు డివిజన్ దువ్వూరు సెక్షన్ నందు యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేసినారు. ఈ కార్యక్రమానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మైదుకూరు డివిజన్ అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ ఇప్పటివరకు జీతాలు వేయకపోవడం శోచనీయం కార్మికులు ఉద్యోగులు అందరూ బ్యాంకుల నందు లోన్లు తీసుకొని ఈఎంఐ పెనాల్టీలు కట్టవలసి వస్తుందని తెలిపారు. యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బి. నాయబ్ రసూల్ మాట్లాడుతూ యాజమాన్యం వెంటనే కార్మికులకు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే గ్రేట్ జెఎల్ఎంలకు రావాల్సిన అలవెన్సు అన్ని చెల్లించి వారికి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు కార్మికులకు జీతాలు రాకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాగమల్లయ్య మరియు సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వం మెగా డీఎస్సీ విడుదలచేయాలని కలెక్టర్ కార్యాలయంఎదుట ధర్నా

### - ఎ బి వి పి.




కడప, చిన్న చౌక్, జనవరి-06-(తరణం విలేఖరి)-రాష్ట్రప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్తకార్యదర్శి కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షనాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రచేస్తూ పొలిమేరలు దాటుతూ అధికారంలోకివస్తే ప్రతిసంవత్సరం జాబ్ క్యాలెండర్, ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తానని నిరుద్యోగ యువతకు హామీఇచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగుసంవత్సరాల 8 నెలలు అవుతున్నప్పటికి ఒక్క డీఎస్సీ కూడా విడుదలచేయకుండా రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగులకు మొండిచేయి చూపడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని యువత ఉద్యోగ ,ఉపాధి అవకాశాలులేక ఇతరప్రాంతాలకు, ఇతరరాష్ట్రాలకు, ఇతరదేశాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 25,000 పోస్టులతో డిఎస్సీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి పరిషత్ నాయకులు ప్రతి విద్యార్థిని తడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించుతామని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యసమితి సభ్యులు పెంచలయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యులు మాణిక్యం రాజు, వెంకటేష్, హరి, శంకర్, నిరుద్యోగులు యువత తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రూపాయి ఖర్చులేని సత్వర న్యాయ పరిష్కారం కోసం "పర్మనెంట్ లోక్ అదాలత్"

### శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్- స్వర్ణ ప్రసాద్





కడప,జనవరి,6 :(తరణం ప్రతినిధి )ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కడప నగరాజుపేట సి ఎస్ ఐ స్కూల్ మీటింగ్ హాల్ నందు "శాశ్వత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై విద్యా శాఖ డి.ఇ.ఓ.,డిప్యూటీ డి.ఇ.ఓ.లు మరియు వారి అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందిస్తారని అన్నారు."పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల (పార్టీస్ ) మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేశామన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా (పబ్లిక్ యూటీలిటీ సర్వీసెస్ ) రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ యొక్క నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి ? జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గల వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్ లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేశామన్నారు. అయితే లోక్ ఆధాలత్ లో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్ లో పరిష్కరించు కోవచ్చున్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు.పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం కాదగిన ప్రజా ప్రయోజిత సేవల వివరాలు1. రవాణా సేవలు: రోడ్డు, రైల్వే మరియు విమాన సేవలకు సంబంధించి ప్రయాణీకులు తరలింపు, సరుకుల రవాణా సేవలు 2. పోస్టల్, టెలిగ్రామ్ మరియు టెలిఫోన్ సేవలు. 3. పవరు, విద్యుత్ (ఎలక్ట్రిసిటీ) మరియు నీటి సరఫరా సేవలు.4. మునిసిపాలిటి, గ్రామ పంచాయతీల సేవలకు సంబంధించి మురుగునీటి కాల్వల నిర్వహణ, ప్రజా సౌకర్యముల ఏర్పాటు లాంటి సేవలు.5. ప్రజా ఆరోగ్యం మరియు వైద్య చికిత్సా కేంద్రములకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ సేవలు. 6. భీమా రంగానికి సంబంధించి జీవిత భీమా మరియు సాధారణ భీమాలు ప్రభుత్వ మరియు ప్రవేట్ రంగాలలో జీవిత భీమా, వాహన భీమా, పంటల భీమా, గృహ భీమా మొదలుగు సేవలు 7. బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు.8. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు. 9. విద్య, విద్యాసంస్థలకు సంబంధించి ప్రభుత్వ మరియు ప్రవేట్ విద్యా సంస్థల సేవలు.10. స్థిరాస్తి వ్యాపారము (రియల్ ఎస్టేట్): ప్లాట్స్, గృహ నిర్మాణ సేవలు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ డి.ఇ.ఓ. రాఘవ రెడ్డి, డిప్యూటీ డి.ఇ.ఓ.,లు మరియు వారి అధికారులు, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్స్ ఎం. వి. సుబ్బా రెడ్డి, ఎం. ఆదినారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల్లోఅక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..

### నెల్లూరు రేంజ్ అధికారి మాల్యాద్రి



నెల్లూరు జనవరి 6(తరణం బ్యూరో ) సైదాపురం మండలంలోని సైదాపురం అటవీ ప్రాంతంలో శుక్రవారం రాత్రి అక్రమంగా తెల్లరాయి జోరుగా సాగుతోంది. ఇక్కడ మైనింగ్ చూపించి ఫారెస్ట్ లో గ్రామంలోని పలుకుబడి ఉన్నవారు అక్రమ మైనింగ్ ను ఈ మైనింగ్ లీజులో ప్రదేశంలోకి డంపింగ్ చేసి ఆ ప్రదేశంలో లోడింగ్ చేసి తరలిస్తూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. క్వార్ట్జ్, పల్స్ ఫార్ నుండి తీసినా పౌడర్ కు విదేశాల్లో మంచి డిమాండ్ ఉండటంతో అక్రమార్కులు ఫారెస్ట్ లోను భారీ ఎత్తున మైనింగ్ చేస్తూ లీజు ప్రదేశం డబ్బింగ్ చేస్తూ వారి దందా ను సాగిస్తున్నారు.రాత్రి సమయంలో గ్రామస్తులు నెల్లూరు జిల్లా రేంజర్ అధికారి మాలాద్రి సమాచారం అందుకొని సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని అటవీ లో అక్రమంగా రెండు జెసిబి తో తెల్లరాయిని లోడ్డుతున్న గుర్తుతెలియని వ్యక్తులు రెండు జె.సి.బి. ను, రెండు ట్రాక్టర్ ను వదిలేసి పరారు అయ్యారు. రెండు జేసీబిలను రెండు ట్రాక్టర్ ను నెల్లూరు రేంజ్ అధికారి అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ అమీనాయ్య, బీట్ ఆఫీసర్లు గిరిజ,రవి,అనూష.ఎఫ్. యస్. ఓ ,రాజేంద్ర, శేషయ్య,రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్య,ఉపాధి రాజకీయ చైతన్యమే అజెండాగా నేటి నుండే ముస్లిం ఐక్యవేదిక బస్సు యాత్ర.

మదనపల్లె జనవరి 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విద్య,ఉపాధి రాజకీయ చైతన్యం మరియు సేవా కార్యక్రమాలు అజెండాగా నేటి నుండే ముస్లిం ఐక్యవేదిక బస్సు యాత్ర చేపడుతున్నట్లు రాష్ట్ర అధికార ప్రతినిది సయ్యద్ ఖలీల్ ప్రకటించారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ రంగనాథ్ మిశ్రా సచార్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ముస్లిం లు విద్య, ఉపాధి రంగాల్లో వెనుక బడి వున్నారని గుర్తు చేశారు. దీనిపై గడిచిన పది ఏళ్ళ గా ప్రభుత్వాలు ఆ నివేదిక అమలు చేయడం లో నిర్లక్ష్యం చేశాయన్నారు. వీటిపై ముస్లిం ఐక్య వేదిక ను స్థాపించి బలోపేతం చేయడానికి బస్సు యాత్ర ను తోలుత రాయలసీమ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఆదివారం ప్రారంభమయ్యే బస్సు యాత్ర కార్యక్రమాన్ని తొలత చిత్తూరు బస్టాండ్ నుంచి బెంగళూరు బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం బెంగళూరు బస్టాండ్లో సమావేశం జరుగుతుందని చెప్పారు. జాయింట్ సెక్రటరీ సయ్యద్ నూర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలనుండి ముస్లిం ల విద్య, ఉపాధి, వైద్యం తో పాటు రాజకీయ అవకాశాలు కోసం పని చేస్తోందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనాబా ధమాషా ప్రకారం 15 ఎమ్మెల్యే సీట్లు, 4 ఎంపీ సీట్లు ఇవ్వాలని కోరారు. తమకు ఏ రాజకీయ పార్టీ తోనూ




సంబంధంలేదన్నారు. అవకాశాలు ఇవ్వని పక్షం లో తామే స్వతంత్రంగా ఎన్నికల బరిలో నిలుస్తామని ప్రకటించారు. ఈ సమావేశం లో అబ్దుల్ అజీజ్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నూర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నజీర్ బాషా, అన్నమయ్య జిల్లా సలహాదారు ఫయాజ్ బాషాలు పాల్గొన్నారు.

# శోభాయాత్రలో పాల్గొన్న డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు

(విశాఖపట్నం.జనవరి06, తరణం ప్రతినిధి)డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు ఎన్సిసి అధికారులు ఈ నెల 12, న స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని రామకృష్ణ మిషన్ వారిచె నిర్వహించిన వివేకా శోభాయాత్ర ప్రభుత్వ మహిళా కళాశాల నుంచి ఆర్కే బీచ్ రామకృష్ణ మిషన్ వరకు వందల మంది విద్యార్థులతో నిర్వహించారు.ఈ శోభాయాత్రలో ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హరినాథ్ ,డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు మరియు వాలంటీర్లు అధ్యాపకులు బాలకృష్ణ,ఎన్సిసి క్రెడిట్ పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొన్నారు.



07.01_Thur-Tharanam 1-8.qxd 1/6/2024 7:28 PM Page 5



# కందుల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న..భేరి రామచందర్ యాదవ్



పఠాన్ చేరు, జనవరి 06 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని రామచంద్రపురం, భారతి నగర్ బీహెచ్ఈఎల్ ఎల్ఐజి ఫంక్షన్ హాల్ లో కందుల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ కందుల అంకారావు కందుల సునీత ల ఏకైక పుత్రిక తేజస్విని ని గుంజి ఈశ్వరమ్మ - బ్రహ్మయ్య ల తృతీయ పుత్రుడు గుంజి గోవింద్ ల వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కలకాలం చిలకా గోరింకల్లా కలిసిమెలిసి ఆదర్శంగా బతకాలని దీవించారు, గుల్ మోహర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, నేతాజీనగర్ కాలనీ అధ్యక్షులు భేరీ రామచంద్ర యాదవ్ నూతన వధూ వరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజ్, వెంకటేష్ మేస్త్రి, గోపాల్ యాదవ్, కందుల శ్రీనివాస్, ఎండి కరామత్, కాలనీ పెద్దలు, మహిళలు, యువజన నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో సమర్థ విధులపట్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు ప్రశంస ఎస్పి ప్రవీణ్ కుమార్



నిర్మల్ జనవరి 6(తరణం బ్యూరో)ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రశాంతంగా జరగడానికి ప్రతి చిన్న సమాచారాన్ని అందించిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ ప్రశంస పత్రాలతో పాటు నగదును బహూకరించారు వివరాలకు వెళితే నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లో ఎన్నికల గాను స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ కానిస్టేబుల్ లక్ష్మీరాజనులకు లక్ష్మీరాజములకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశంలో ప్రత్యేకంగా ఖానాపూర్ ప్రాంత పోలీసులను గౌరవించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు జటిలమైన ఏమైనా ఎన్నికల్లో శాంతియుతంగా జరగడానికి సహకరించడం తో ఖానాపూర్ పోలీస్ స్టేషన్కు పేరు తెచ్చారని సిఐ డి మోహన్ ఎస్ఐ లింబాద్రి సహచర పోలీసులు ఆనందం వ్యక్తం చేశారు

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న..కాట శ్రీనివాస్ గౌడ్



పఠాన్ చేరు, జనవరి 06 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 21, 22, 23 వార్డులలో ప్రజాపాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరై దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి రసీదులను వారికి అందజేసిన పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, ట్రెజరర్ సుధాకర్ యాదవ్, కౌన్సిలర్ మున్నా, జనరల్ సెక్రెటరీ రమేష్ యాదవ్, మహేష్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, చేనేత విభాగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు రవీందర్, ప్రకాష్, మురళీ, ఇశ్వర్ రెడ్డి, ఉమాశంకర్, గోపాల్ రెడ్డి, చుక్కరెడ్డి, విజయ్, సిద్ధు, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్, సతీష్, ఎల్లయ్య, క్రిష్ణ, సురేష్, సోను, రాములు, హనుమంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేవస్ జి యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమికదారులపై చర్య తీసుకోవాలి

## ముష్పిపలచైర్మన్ ,కమిషనర్లకు వినతించిన పట్టణ ప్రజలు

ఖానాపూర్ జనవరి 6(తరణం బ్యూరో) ప్రభుత్వ పాఠశాల గేటు మూసివేసి అక్రమంగా వ్యాపారం చేసుకుంటున్నాం ఆక్రమించుకోవాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ కు కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి పట్టణవాసులు వినతిపత్రం సమర్పించారు ఫారెస్ట్ కార్యాలయం ఎదురుగా గల ప్రభుత్వ బస్టాండ్ మీడియం స్కూల్ ప్రస్తుతం నడవని మెయిన్ గేట్ను మూసివేసి కూరగాయల వ్యాపారం చేసుకుంటున్న సదరు వ్యక్తికి మున్సిపల్ శాఖ పాలకుల సహకారం ఉందని పట్టణ ప్రజలు ఆరోపించారు వారంలో రెండు మంగళ ్ళ మస్తాన్ అనుకోని ఉన్నాయి ప్రాంతం ఎప్పుడు బిజీబిజీగా ఉంటుందని వారన్నారు

ఉదయం పూట కూరగాయలు ఇదే దారిన పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రి ఉండడం వల్ల ఉదయం నుండి సాయంత్రం వరకు కిటకిటలాడుతుంది వాహనదారులు పార్కింగ్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఫోటోలు పెట్టి వేస్తున్నారు ప్రస్తుత ఆక్రమించిన ఉర్దూ మీడియం స్కూల్ గేట్లు చర్చినట్లయితే అందులో పార్కింగ్ తో పాటు బాత్రూంలో ఉండడం వల్ల మహిళలకు పురుషులకు మూత్రశాలలతో పాటు స్వచ్ఛమైన బోరు నీరు కూడా వాడకంలోకి తెచ్చుకోవచ్చని,అలాగే ప్రాంగణం లోనే శాఖ గ్రంథాలయం ఉండడంవల్ల పాఠకులకు పాఠకుల వాహనాలకు కూడా సౌకర్యం కలుగుతుందని అన్నారు ఇందులోతిమ్మాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు బీసీ రాజన్న



రాజా గంగన్న పరంకుశం శ్రీనివాస్ నేత శ్యామ్తో పాటు నాగరాజు గంగ నరసయ్య మహేష్ ప్రదీప్ నాగేంద్రరావు దేవేందర్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు వెంటనే కాలి చేయించి ప్రజలకు సహకరించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ సిఐ ఎస్ఐ లకు వినతి పత్రం అందజేశారు ఎస్సై లింబాద్రి స్పందిస్తూ మున్సిపల్ శాఖ ఆదేశిస్తే ఖాళీ చేయడానికి బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేందర్ కోప్షన్ మెంబర్ బండారి కిషోర్ కారింగుల సుమన్ లు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన..గుండె గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, జనవరి 06 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, ప్రజల మనిషి బిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా మసీదు బండ బిజెపి పార్టీ కార్యాలయంలో ఆర్వైటీం ప్రధాన కార్యదర్శి, బిజెపి మక్త మహబూబ్ పేట్ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ మిత్ర బృందంతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, శ్రీను, గంగారం మల్లేష్, కోంచ శివరాజ్ ముదిరాజ్, జాజారావు, శ్రీనివాస్, చంద్ర మాసిరెడ్డి, మల్లేష్, రాహుల్ పాశ్వాన్, దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు

# దళారులను నమ్మి మోసపోవద్దు

## అధికారుల స్వచ్ఛందంగా పని చేయాలి
## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ జనవరి 6(తరణం బ్యూరో) ఖానాపూర్ నియోజక వర్గంలో పెంబి లోరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను కొందరు దళారులు తప్పుద్రోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తారని ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.శనివారం పెంబి మండల కేంద్రంలోని గ్రామ ఇం పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎర్పడిందని అన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ప్రజలు ఎవరు దళారులను నమ్మొద్దన్నారు. అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.అక్రమంగా ఇసుక తరలించి మాఫీయా చేస్తున్న వారి బండ్లను సిజ్ చేయాలనీ అధికారులను ఆదేశించారు.ఈ



కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులచే ఆటో దగ్ధం



ఖానాపూర్ జనవరి 6(తరణం బ్యూరో)ఖానాపూర్, కొమురం భీం చౌరస్తా దగ్గరలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నివాసముంటున్న మునుగురి పరమేశ్వర్ ఆటోను తను నివాసముంటున్న డబుల్ బెడ్ రూమ్ ముందర పార్కింగ్ చేసి పడుకోగా, శనివారం తెల్లవారు జామున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారని. ఎస్ ఐ లింబాద్రి తెలిపారు.ఇట్టి ఆటో పూర్తిగా కాలిపోయి%శీ%ది మునుగురి పరమేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ లింబాద్రి తెలిపినారు.

# అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

ఖానాపూర్ జనవరి 6(తరణం బ్యూరో) మున్సిపాలిటి పరిధిలోని 12వ వార్డు సుభాష్ నగర్ లో అభయహస్తం దరఖాస్తుల స్వీకరించారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పౌజియ షబ్బీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ కె శ్రీనివాస్,వార్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సలీం ఖాన్,మిర్జా, షకీల్,శ్రీకాంత్, మెప్మా సిబ్బంది శివ,గంధం నారాయణ,రాజు,రమేష్,సురేష్, అంగన్వాడీ టీచర్ మమత,ఆశ వర్కర్ పుష్ప,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# ఎమ్మెల్యే బొజ్జు చెక్కుల పంపిణీ



ఖానాపూర్) జనవరి 6(తరణం బ్యూరో)కడం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణి చేశారు ఇందులో ఎంపీపీ అలెగ్జాండర్ ఎంపిడివో. తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు



(మెదక్ జిల్లా) జనవరి 06 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగిమండల కేంద్రంలో శ్రీరాముల వారికి పూజలు చేసిన అక్షింతలను నార్సింగి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఇంటింటికి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ జన్మభూమి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోట్లాది హిందువుల కల అని అన్నారు. శ్రీరామ అక్షింతలు నెత్తిపై చల్లుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవాలని అన్నారు. ప్రాణ ప్రతిష్ట జరిగిన రోజు రాత్రి ప్రతి ఇంటి ముందర 5 దీపాలను వెలిగించి పండుగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్నిఎత్తి వేయాలి

### కామనురు శ్రీనివాసులురెడ్డి



కడప జనవరి 6 (తరణం విలేకరి)అంగన్వాడీలకు దక్కాల్సిన కనీస అవసరాల కోసం 26రోజుల తరబడి సమ్మె చేస్తుంటే వారి సమస్యను పరిష్కరించాల్సింది పోయి, అధికార బలంతో అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ఉపయోగిస్తారా అని, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనివాసులురెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన, చట్టబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి పోరాడుతున్న అంగన్వాడీలపై జీవో నెంబర్ 2 ఎస్మా ప్రయోగించిన తీరుచూస్తుంటే

ఉద్యమానికి ప్రభుత్వం ఎంతగా భయపడుతుందో అర్థమవుతుందన్నారు. గతంలో ఉద్యోగుల, కార్మికుల పోరాటాలపై ఎస్మాను ప్రయోగించిన ముఖ్యమంత్రులందరూ అధికారాన్ని కోల్పోయారని, జగన్ కూడా ఆ జాబితాలో చేరేందుకు సిద్ధపడాలని హెచ్చరించారు. ఏ ఒక్క అంగన్వాడీ కూడా ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, అంగన్వాడి ఉద్యమానికి కావాల్సిన న్యాయ సహకారం అందిస్తామని అన్నారు . రాష్ట్రంలో 6నెలలు సమ్మెలను నిషేధిస్తూ జగన్ ప్రభుత్వం ఇచ్చిన అదేశాలపట్ల మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి అధికారం రెండునెలలే ఉండగా 6 నెలల ఆదేశాలను ఎలా ఇచ్చారని ఎద్దేవాచేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీ డిమాండ్లు పరిష్కరించడం మినహా మరొక మార్గం లేదని స్పష్టం చేశారు. అంగన్వాడీలపై ఉపయోగించిన ఎస్మా చట్టాన్ని వెంటనే ఎత్తివేయాలని వ మాట్లాడుతూ, అంగన్వాడిఏమి గొంతమ్మ కోరికలలేమి కోరలేదని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యులు ఎవరు బతకలేని రోజులు కల్పించారని, ఇబ్బడి ముబ్బడిగా నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోలు, చార్జీలు ఇలా ఒకటేమిటి అన్ని రంగాలలో ధరలను పెంచుకుంటూ పోతున్న మీరు, అంగన్వాడి వేతనాల పెంపు విషయం అడగగానే, వారిపై ఎందుకు ఇంత కక్ష సాధింపు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజల సమస్యలేవీ పట్టడం లేవని ఆయనకు పట్టిందల్లా వచ్చే ఎన్నికలలో ఎలా గెలవాలా! ఎన్ని సీట్లు గెలవాలా, ఎవరిని నియమించాలా! అన్నదానిపై మాత్రమే ఆలోచిస్తున్నారని రాష్ట్రంలో అగ్నిగోళంలా మండుతున్న అంగన్వాడి, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రజా తంత్ర వాదులంతా ప్రభుత్వ వ్యతిరేక చర్యలను ఖండించాలని ఆయన కోరారు.

# అంగానవాడి ఉద్యోగులపై ఎస్మా దారుణ చర్య

### ప్రజానాయకుడు సత్య సాయినాథ్ శర్మ
### రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం



కమలాపురం, జనవరి 6(తరణం విలేఖరి)రాష్ట్ర వ్యాప్తంగా హక్కుల సాధనకోసం పోరాటం చేస్తున్న అంగనవాడి ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా అమలు చేయడం దారుణ చర్య అని తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమలాపురం లో శనివారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ అంగనావాడి ఉద్యోగుల కంటే వెయ్యి రూపాయల ఎక్కువ వేతనం ఇస్తామని ఎన్నికలు ముందు ఇచ్చిన హామీని అమలు చేయమని అంగనావాడి ఉద్యోగులు 26 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం హేయకరమైన చర్య గా ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో కనీస వేతనానికి పనిచేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై ఎస్మా అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. లక్షలాదిమంది మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు కూడా లేకపోవడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోమని అంగన్వాడీ ఉద్యోగులు కోరితే ఎస్మా ప్రయోగిస్తారా అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇటువంటి నిరంకుశ నియంతృత్వ విధానాలతో హక్కులను కాలరాసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడం తగదన్నారు. ఎస్మా ప్రయోగించినంత మాత్రాన రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించినట్టు కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల ఉద్యమం మరింత తీవ్రతరం దాల్చకముందే ప్రభుత్వం వారి డిమాండ్లు తీర్చాలన్నారు. ఎస్మా ప్రయోగించి ఉద్యమం ఆపలేరన్నారు. అంగనవాడి ఉద్యోగులకు మద్దతుగా ఆందోళన చేయడానికి తాము కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు

# అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఖండిస్తున్నాం.

### రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు
### చమర్తి జగన్మోహన్ రాజు,
### అర్జె.వెంకటేష్.
### సమ్మె లో వున్నా కార్మికులకు భోజన వసతి.



మదనపల్లె జనవరి 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అంగన్‌వాడీ సిబ్బందిపై రాష్ట్ర ప్రభుత్వ అవలంబిస్తున్న నిరంకుశ విధానాలను ఖండిస్తున్నామని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్ లు పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ శనివారం దీక్ష శిబిరంలో మదనపల్లె టిడిపి ఇన్‌ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ సూచనల మేరకు టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, మర్పూరి సుధాకర్ నాయుడు, మాజీ సర్పంచ్ బద్దెల రాజన్న, ముస్లిం మైనారిటీ నాయకులు అన్వర్ బాషా లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమ్మెలో వున్న అంగన్‌వాడీ సిబ్బందికి మధ్యాహ్నం భోజనం స్వయంగా వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని ఖండించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. గత 26 రోజులుగా శాంతి యుతంగా జరుగుతున్న అంగన్వాడీలను ఎస్మా చట్ట పరిధిలోకి తీసుకు వచ్చి సమ్మెను నిషేధించడం అప్రజా స్వామికమన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అంగన్‌వాడీలకు తగిన విధంగా న్యాయం చేస్తామని ప్రకటించారు. న్యాయ బద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలను కోవడం అవివేకమన్నారు. ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా సీనియర్ నాయకులు మర్పూరి సుధాకర్ నాయుడు అంగన్‌వాడీ సిబ్బంది ఖర్చులకు రూ.రెండు వేలు నగదు అందించారు. సమ్మె ముగిసే వరకు తాము అండగా వుంటామని హామీ ఇచ్చారు.

# అధికార వైకాపా విధానాలను ఎండగట్ట డానికే రా కదలి రా.

### నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్
### యర్రబల్లి వెంకటరమణా రెడ్డి.




మదనపల్లె జనవరి 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అధికార వైకాపా విధానాలను ఎండగట్ట డానికే రా కదలి రా పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను శ్రీకారం చుట్టిందని మదనపల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ యర్రబల్లి వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆదేశాల మేరకు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో పాటు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అరచకపాలననకు స్వస్తి పలికేందుకు, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రజల మంచిని కోరుతూ, ప్రజలతో మమేకమై పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా రా కదలి రా, అంటూ జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయడం మరియు బీసీ లకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తూ జయహో బీసీ అనే కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతయ్య, ప్రభాకర్, మల్లికార్జున, శ్రీనివాసులు,బొంబాయి దుర్గా, సికిందర్, దాదు, బావాజాన్, అయుబ్, రమేష్, మోహన, రాజారెడ్డి, బాలకృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ ఈశ్వరీమాత ఆరాధనోత్సవాలు

### - జగజ్జనని నామస్మరణతో మార్మోగిన శ్రీ ఈశ్వరీదేవి మఠం
### - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
### - భారీగా హాజరైన మహిళలు మరియు భక్తులు



బ్రహ్మంగారి మఠం, జనవరి 06(బాల గురయ్య, తరణం విలేఖరి) : జగన్మాత పాహిమాం అంటూ భక్తులు వేడుకున్నారు. మమ్మల్ని చల్లంగా చూడు తల్లీ.. అంటూ వారు ప్రార్థించారు. శ్రీఈశ్వరీదేవి మఠం, పరిసర ప్రాంతాలు జగజ్జనని నామస్మరణతో మార్మోగాయి. బ్రహ్మంగారి మఠం భక్తజన సంద్రంగా మారింది. శ్రీ ఈశ్వరీదేవి ఆరాధన గురుపూజోత్సవాలు మూడు రోజుల నుంచి ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రధాన ఘట్టమైన శుక్రవారం కార్యక్రమాలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. అమ్మవారు సజీవ సమాధి నిష్ట వహించిన మార్గశిర బహుళ నవమి కావడంతో.. భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం సుప్రభాతం, కలశతీర్థం, పంచామృతాభిషేకం, సహస్రనామ కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ విరాట్ భవన్ నుంచి ఆలయం వరకు నగరోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కోలాటం, చెక్కభజనలు నిర్వహించారు. మహిళా భక్తుల కాషాయ వస్త్రాధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో శ్రీ ఈశ్వరీ మాత సేవా సమితి ట్రస్ట్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంగల కుదుటి సుశీల పర్యవేక్షణలో మహిళా భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర సమర్పించారు. అమ్మవారి మాలధారులు ఇరుముడి సమర్పించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన, శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వామి, రాజ రాజేశ్వరిదేవి దంపతులు మరియు భక్తులు పాల్గొన్నారు.కమనీయంగా దీక్షా బంధన అలంకరణమధ్యాహ్నం ద్వారపూజ, నైవేద్యం, మంత్రపుష్పం, నీరాజనం, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. లోకపావనికి దీక్షా బంధన అలంకరణ చేశారు. అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి తులాభారం నిర్వహించారు. సింహ వాహనంపై అమ్మవారిని కొలువు దీర్చ గ్రామోత్సవం నిర్వహించారు. సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. దీపాల వెలుగుతో దేవస్థానం కాంతులీనింది. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. వారు కనులారా అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. దుకాణాలు సందడిగా మారాయి. తొలిసారిగా కక్కయ్య మఠం నుండి శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారికి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ సారె, పసుపు కుంకుమ అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహాచారి, లీగల్ అడ్వైజరి చైర్మన్ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడాన్ని ఖండిస్తున్నాం

### డి సి సి ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు



ఒంటిమిట్ట జనవరి 6 తరణం విలేఖరి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంగనవాడీలకు న్యాయం జరగాలని హైకోర్టుకు ఆశ్రయిస్తాం, ప్రభుత్వ మొండివైఖిరి పై ఉక్కుపాదం మోపుతామని డి సి సి ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు అన్నారు. రాజంపేట నియోజకవర్గం అంగన్వాడీలపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడాన్ని ఆయన ఖండించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలి రాజకీయాల్లో నిమగ్నమయ్యారన్నారుఘాటుగా విమర్శించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యేల స్థానాలు మార్చినంత మాత్రాన గెలవటం అసాధ్యమన్నారు. ప్రజాతంత్ర వాదులంతా ప్రభుత్వ చర్యలను ఖండించాలని కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై జగన్ సర్కార్ ఉక్కుపాదం మోపింది. అంగన్వాడీల సమ్మెపై సర్కార్ ఎస్మా అస్త్రాన్ని ప్రయోగించింది. అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారిని అత్యవసర సర్వీసు కిందకు తీసుకొస్తూ జీవో జారీ చేసింది. ఆరు నెలలు పాటు సమ్మె నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీల సేవలు అత్యవసర సర్వీసులు కిందకు రానప్పటికీ... వారిని అత్యవసర సర్వీసుల కిందకు ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ మేరకు జీవో నంబర్ 2ను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.దీనిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగురుద్రరాజు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హైకోర్టు లో తేల్చుకుంటాని సిద్ధంగా వుందని ...ప్రభుత్వ నియతృత్వ వైఖిరి ని ప్రజల్లో తీసుకువెళుతామని ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కి ఘాటుగా విమర్శించారు

# శ్రీ రామ్ ఫైనాన్స్ బాధితులకు తక్షణం న్యాయంచేయాలి

### -రెండు కోట్ల రూపాయలు స్కాంకు పాల్పడిన శ్రీ రామ్ ఫైనాన్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలి.
### -సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి చంద్రారెడ్డి, పి వెంకటసుబ్బయ్యల డిమాండ్.

కడప, చిన్న చౌక్, జనవరి -06-(తరణం విలేఖరి)-శ్రీరామ్ ఫైనాన్స్ యాజమాన్యం రెండు కోట్లకుపైగా స్కాముకు పాల్పడిందని బాధితులకు తక్షణమే న్యాయంచేయాలనిసిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి చంద్రారెడ్డి, పి వెంకటసుబ్బయ్యలు డిమాండ్ చేశారు.శనివారం సిఐటియు కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరకాలంగా శ్రీరామ్ ఫైనాన్స్ క్యాషియర్ గా పనిచేస్తున్న సౌజన్య లోన్ తీసుకున్న బాధితులదగ్గర డబ్బులు తీసుకొని వారికి ఎలాంటి రసీదులు ఇవ్వడంగాని, ఆన్లైన్ చేయడంగాని చేయకుండా డబ్బుతోపాటు బంగారంకూడా తీసుకొని దాదాపుగా రెండుకోట్ల రూపాయలకుపైగా స్కాంకు పాల్పడ్డారని తెలిపారు. శ్రీ రామ్ ఫైనాన్స్ యాజమాన్యాన్ని బాధితులుకలిస్తే తమకు ఎలాంటి సంబంధంలేదని మీరు డబ్బుకడితే రసీదు ఎందుకు తీసుకోలేదని తిరుగు ప్రశ్నలతో తిరగబడుతున్నారన్నారు. వన్ టైం సెటిల్మెంట్ డబ్బులు, అలాగే గోల్డ్ లోన్ ఇతర అన్నిరకాల డబ్బులని సౌజన్య మరి కొంతమందికలిసి ఈ స్కాంకు పాల్పడ్డారని తక్షణమే వారిపైన క్రిమినల్ కేసు నమోదుచేసి బాధితుల డబ్బులు,బంగారం రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులతోకలిసి సిఐటియు న్యాయపోరాటం చేస్తుందని తెలిపారు.

# 1800 మెగా వాట్ వీరబల్లి ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



అన్నమయ్య జనవరి 6 తరణం బ్యూరో) 1800 మెగావాట్ వీరబల్లి ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వీరబల్లి ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ 1800 మెగా వాట్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు వీరబల్లి మండలంలో 616.56 ఎకరాలు, రామాపురం మండలంలో 59.35 సెంట్లు అవసరం అవుతాయని ప్రతిపాదిత ప్రాజెక్టు అధికారులు గుర్తించడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్ భూముల నిమిత్తం ఇప్పటికే ఫారం ఏ2, ఫారం- సి లలో అనుమతులు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్ నిమిత్తం సేకరిస్తున్న ప్రభుత్వ, డికేటి, పట్టా ల్యాండ్ లలో నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో

ఉన్నవని, సేకరిస్తున్న భూములకు చట్టపరిధిలో న్యాయమైన ధరను చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాజంపేట రాయచోటి ఆర్డీవోలు రామకృష్ణారెడ్డి, రంగస్వామి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి డిఈ సహదేవరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, ఫారెస్ట్ అధికారులు, సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నా

# అంగన్వాడీలపై ఎస్మాచట్టాన్ని ఎత్తివేయాలి

### -ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి.



కడప, చిన్న చౌక్, జనవరి -06-(తరణం విలేఖరి)-అంగన్వాడీలకు దక్కాల్సిన కనీస అవసరాలకోసం రోజులతరబడి సమ్మెచేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి, అధికారబలంతో అంగన్వాడీలపై ఎస్మాచట్టాన్ని ఉపయోగిస్తారా అని, రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకార్యదర్శి రవిశంకర్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రఆగ్రహం వ్యక్తంచేశారు. అంగన్వాడీలపై ఉపయోగించిన ఎస్మాచట్టాన్ని వెంటనే ఎత్తివేయాలని తన కార్యాలయంనందు విలేఖరుల సమావేశంనందు ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్వాడీలు ఏమి గొంతమ్మ కోరికలుకోరలేదని ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత సామాన్యులు ఎవరు బతకలేని రోజులు కల్పించారని, ఇబ్బడి ముబ్బడిగా నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు ధరలు, ప్రయాణచార్జీలు ఇలా ఒకటేమిటి అన్ని రంగాలలో ధరలను పెంచుకుంటూ పోతున్న మీరు, అంగన్వాడి వేతనాలపెంపు విషయం అడగగానే, వారిపై ఎందుకు ఇంత కక్షసాధింపు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.ముఖ్యమంత్రికి రాష్ట్రప్రజల సమస్యలేవీ పట్టడంలేదని ఆయనకు పట్టిందల్లా వచ్చేఎన్నికలలో ఎలా గెలవాలి! ఎన్ని సీట్లు గెలవాలి, ఎవరిని నియమించాలి! అన్నదానిపై మాత్రమే ఆలోచిస్తున్నారని రాష్ట్రంలో అగ్నిగోళంలా మండుతున్న అంగన్వాడి, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏమాత్రం లేదన్నారు.ప్రజాతంత్ర వాదులంతా ప్రభుత్వ వ్యతిరేక చర్యలను ఖండించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం చారిత్రాత్మకం....

### రాయచోటి ప్రజల చిరకాల కోరిక ను నెరవేర్చిన సిఎం జగన్ మోహన్ రెడ్డి

### రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి







అన్నమయ్య జనవరి 6 (తరణం బ్యూరో)వైద్యం కోసం వచ్చే ప్రతి సామాన్యుడికి అన్ని రకాల మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే వందపడకల ఆసుపత్రి ప్రధాన లక్ష్యమని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు .శనివారం శాసన మండలి డిప్యూటి చైర్మన్ జకియా ఖనం,జిల్లా కలెక్టర్ గిరిషా పీఎస్.లు రాయచోటి లో సుమారు 23 కోట్లతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని ప్రారంబించారు ముఖ్యఅతిదిలుగా హాజరైన వారికీ ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్ అద్వర్యంలో ఘన స్వాగతం పలికారు .అనంతరం మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాష ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్,అన్నమయ్య జిల్లా డి ఎం హెచ్ వో కొండయ్య, ప్రాంతీయ వైద్యశాల సూపరిటెండెంట్ డేవిడ్ సుకుమార్,ప్రముఖ సీనియర్ వైద్యులు బయా రెడ్డి ,నారాయణ రెడ్డి , తదితర ముఖ్యమైన అధికారులు ,వైకాప నాయకులతో కలిసి ఆసుపత్రి ప్రారంబోత్సవ శిలపలకాన్ని ఆవిష్కరించారు. అక్కడ నుండి వేద మంత్రాలు ,మేళ తాళాలు నడుమ పూర్ణ కుంభం తో ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్దకు చేరుకొని జ్యోతి ప్రజ్వలన గావించారు .ఆసుపత్రి లో వివధ రకాల వైద్య సేవలందించే గదులను ప్రారంబించి వైద్యం కోసం వచ్చే రోగులకు సంబందించిన వసతులను అడిగి తెలుసుకొన్నారు . మీడియా సమావేశంలో వారు మాట్లాడుతు ఈ దినం చాల చారిత్రాత్మక దినం అన్నారు .వందపడకల ఆసుపత్రి రోగులకు అందుబాటులోకి రావడంతో రాయచోటి ప్రజల చిరకాల కోరిక నేటితో నేరవేరిందన్నారు.ఎపి సిఎం జగన్ మోహన్ రెడ్డి మొట్ట మొదటి సారిగా రాయచోటిలో పర్యటించినప్పుడు వందపడకల ఆసుపత్రి నిర్మాణం కొరకు శంకు స్థాపన చేశారన్నారు .కరోనా కారణంగా ఆలస్యం అయ్యిందన్న శ్రీకాంత్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి ,కలెక్టర్ గిరిషా పీఎస్ ల సహకారంతో త్వరిత గతిన నిర్మాణాలను పూర్తీ చేసుకొని అందుబాటులోకి తెచ్చామన్నారు .త్వరలోనే సిటి స్కాన్ ,8 బెడ్లు నున్న డయాల్సిస్ ను 20 బెడ్లకు పెంచే విదంగా కృషి చేస్తామన్నారు.

# అంగన్వాడి వర్కర్లపై ఎస్మా ప్రయోగం దుర్మార్గమైన చర్య

### -జీవో నెంబర్ 2 ను రద్దు చేయకపోతే రాష్ట్వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం అవుతుంది.

### -కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య.




కడప, చిన్న చౌక్, జనవరి -06-(తరణం విల్ ఈవిలేఖరి)-అంగన్వాడి వర్కర్లపై జగన్ ప్రభుత్వం శనివారం జీవో నెంబర్ 2 తీసుకొనివచ్చి ఎస్మాచట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన చర్యని కాంగ్రెస్ పార్టీ కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య ఖండించారు..మీరు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించనందువల్లే వారు సమ్మెబాట పట్టారని ఆయన గుర్తుచేశారు. తప్పు తెలుసుకుని కార్మికులపక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం వారిపై ఎస్మా ప్రయోగించి ఇంత దుర్మార్గానికి ఒడిగట్టడం సబబు కాదని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ యొక్క పూర్తిమద్దతు ఉ ంటుందని ఆయన తెలియజేశారు. జగన్ ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ను రెండును రద్దుచేసుకొని అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే అంగన్వాడి వర్కర్ల తో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా సమ్మెలో పాల్గొంటుందని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం తరపున ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఏ ప్రభుత్వ హయాంలోకూడా ఇంత దారుణంగా కార్మికులు ఇబ్బంది పడలేదని ఆయన తెలియజేశారు.జగన్ నియంతృత్వ పోకడ మానుకోకపోతే రాబోయే ఎలక్షన్లలో భంగపడాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.పెరిగిన నిత్యవసరాలకు అనుగుణంగా సమానవేతనాన్ని ఇవ్వాల్సిందిపోయి ఇచ్చేజీతంలోకూడా ఎస్మాప్రయోగించి కోతలు పెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఆయన తెలియజేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఏ పౌరుడికి ఏ కార్మికుడికైనా నిరసన తెలిపే హక్కుఉంటుందని ఇది తెలుసుకోవాలని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విధ్వంసకర పాలన నుంచి విముక్తి బాబుతోనే సాధ్యం

### బీసీల ఆత్మగౌరవం టిడిపి తోనే

### పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు




రాజంపేట. జనవరి. 6 (తరణం ప్రతినిధి)సైకో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించాలంటే అది కేవలం చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. శనివారం రాజంపేట పట్టణంలోని టిడిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు రూ 12 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆరోపించారు.రాష్ట్రంలో ఎక్కడ రోడ్లు బాగాలేవని,పోలవరం పూర్తి కాలేదని,రాజధాని అమరావతి దేవుడెరుగని అన్నారు.బటన్ నొక్కుతూ సంక్షేమ రాష్ట్రం అని చెప్పుకొంటున్న జగన్ రెడ్డి సంక్షేమం రూపంలో పేదలకు డబ్బులు పంచి అంతకు పది రెట్లు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని ఆరోపించారు.సంక్షేమం పేరుతో పెట్రోల్,డీజిల్,విద్యుత్తు, నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటేలా చేసి పేదలను దోచుకుంటున్నారని విమర్శించారు.టీడీపీ చేపట్టిన భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం ద్వారా పూర్ టూ రిచ్ నినాదంతో ప్రతి ఒక్కరికి ఆర్థిక,సామాజిక భద్రత కల్పిస్తూ భరోసా పత్రాలు అందజేస్తున్నామని,ఈ కార్యక్రమం కోసం ఇంటింటికీ వెళ్ళినప్పుడు పెరిగిన నిత్యావసర ధరలు గురించి ప్రజలు వారి బాధలను పెడుతున్నారన్నారు.నేను విన్నాను - నేను ఉన్నాను అంటూ జగన్ రెడ్డి మాయమాటలు చెప్పి బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలను అనగదొక్కారని తెలిపారు.చంద్రబాబు నాయుడు “జయహో బీసీ” కార్యక్రమం ద్వారా ప్రతి మండలం, నియోజకవర్గంలోనూ బీసీ ల కోసం కార్యక్రమాలు నిర్వహించి వారికి భరోసా కల్పించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.అప్పుల పాలైన రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు, దుర్మార్గ,దౌర్జన్యపు పాలన నుంచి ,విముక్తి కలిగించేందుకు రాష్ట్ర ప్రజలు చంద్రబాబును రా..కదలిరా అంటూ ముక్త కంఠంతో ఆహ్వానిస్తున్నారని,100 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, సర్పంచ్ కోటయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాగ్ మాస్ట్ పోల్ చుట్టూ మొక్కలు నాటిన ఎంపీ

### డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి



(అనకాపల్లి. జనవరి 06,తరణం ప్రతినిధి)అనకాపల్లి పట్టణం ఫ్లాగ్ మాస్ట్ పోల్ చుట్టూ మొక్కలు నాటాలని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి సత్యవతమ్మ అటవీ శాఖ మరియు నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మరియు నేషనల్ హైవే సిబ్బంది వారి సమన్వయంతో సుమారు 1000 మొక్కలు ను నాటడం జరుగుతున్న పనులను శనివారం పరిశీలించడం జరిగినది,త్వరలో ఈ ప్రాంతం లో సిమెంట్ బెంచీలును ఏర్పాటు చేస్తామని,జాతీయ భావాలను పెంపొందించే విధంగా ఈ ప్రాంతాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని పార్లమెంట్ సభ్యురాలు తెలిపారు.

# పాఠశాలలలో గైర్హాజర్ పిల్లలను పర్యవేక్షించాలి



కడప జనవరి 6 (తరణం బ్యూరో): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ సభ్యులు బత్తుల పద్మావతి గారు వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకోన్నారు. తరువాత కస్తూరి బాలిక విద్యాలయం మాదిరెడ్డి గ్రామం,బ్రాహ్మగారి మట్టం సందర్శించారు. మొదటిగా సిబ్బందితో సమావేశమై పాఠశాలను మానివేసిన పిల్లల జాబితా గుర్తించుట మరియు బాల్య వివాహాల నిర్మూలన అంశంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది తీసుకోవలసిన చర్యలు గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను మరియు మౌలిక వసతులను కమిషన్ సభ్యులు పద్మావతి నిశితంగా పరిశీలించారు.ముఖ్యంగా పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి, క్షేత్రస్థాయిలోనే అన్ని లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో విద్యార్థులను మళ్ళీ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండి తన పొరుగువారితో జాగ్రత్తగా మసులుకోవాలన్నారు.బాలల హక్కులను వివరించి 1098 మరియు 100 టోల్ ఫ్రీ నెంబర్లు నంబర్లపై ప్రతి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా టోల్ ఫ్రీ నంబర్లు పాఠశాల గోడలపై ఉంచాలని, కంప్లైంట్ బాక్సులు పాఠశాల ఆవరణలో ఉంచి, పిల్లల నుండి వచ్చిన సమస్యలను ఎప్పుడు ఎప్పటికీ పరిష్కారం చేయాలని చెప్పారు. పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించిన ప్రతిభ అధ్యాపకులకు తగు సూచనలు చేసి, విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ సిబ్బంది శ్రీమతి జి సునీత, పి ఓ ఐ సి, వై విజయ్ కుమారి, సోషల్ వర్కర్, శారదా దేవి పాఠశాల ఇన్చార్జ్ ఎస్ ఓ మల్లీశ్వరి, పాఠశాల సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

# అంపశయంపై వైసిపి

**- కొణతాల వెంకటరావు**

(అనకాపల్లి.జనవరి06, తరణం ప్రతినిధి)వైయస్సార్ రైతు శ్రామిక కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కొన ఊపిరితో వెంటలేషన్ పై ఉందని ఇక సాగనంపడమేనని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ పై విరుచుకుపడ్డారు.రాష్ట్ర విభజన జరిగిన తర్వాత వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని లేని రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ ని నిలిపారని, అలాగే ప్రపంచంలో నౌరు దేశానికి రాజధాని లేదని దాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రాన్ని మూడుముక్కల చేసి రాష్ట్ర పరువు ను తీశారని, ప్రతిసారి ప్రభుత్వ కార్యక్రమాల్లో పేదోడికి పెత్తందారులకు యుద్ధం అని చెప్పుకునే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను చెప్పుకునే ప్రజావేదిక కూల్చివేతతో అరాచక పాలన మొదలు పెట్టారని,5 రూపాయలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను రద్దుచేసి, ఎందరో నిరుపేద కార్మికులకు ఉపాధి కల్పించే ఉచిత ఇసుకను ఆపేసి, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుకలు రద్దుచేసి పండగ పూట సంతోషం లేకుండా చేసిన నియంత జగన్ రెడ్డి అని వెంకటరావు అన్నారు. చంద్రబాబు హయాంలో 122 సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబు దేనని, నాలాగా చంద్రబాబు బటన్ నొక్కలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని, తెలుగుదేశం సంక్షేమ పథకాల పేర్లే మార్చి నేనే సంక్షేమ పథకాల ప్రవేశపెట్టానని గొప్పలు చెప్పడం పులకేసు రాజు తీరులా జగన్ రెడ్డి వ్యవహారం ఉందని వెంకటరావు ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో ఎలాగా అధికారంలోకి రావాలేమని, చేసిన అప్పులు మొత్తం 12 లక్షల కోట్లకు చేరిందని, కాబట్టే వచ్చే ప్రభుత్వం వడ్డీలకు అసలు చెల్లింపులకు పరిమితమై మరి ఇతర పనులు చేపట్టే వీలు లేకుండా అప్పులు చేసి వెళ్లిపోవాలని జగన్ రెడ్డి నిర్ణయించికునట్టుగా కనపడుతుందని, అలాగే ప్రభుత్వ భూములను ప్రైవేటు భూములను దోచుకున్నదే కాకుండా గతంలో ఏ ప్రభుత్వ%శీ% చేయలేనటువంటి ప్రభుత్వ భూములను బ్యాంకులకు తాకట్టు పెట్టిన ఘనత జగన్ రెడ్డి కే దక్కుతుందని, రాష్ట్రాన్ని 30 సంవత్సరాల



వెనక్కి నెట్టేసారని, నిరుద్యోగ యువతీ యువకులకు నిండా ముంచేసారని జాబు క్యాలెండర్, మెగా డీఎస్సీ పేర్లతో ఎదురు చూసి మోసపోయారని వెంకటరావు ఆవేదన వ్యక్తుపరిచారు. ఇక వైసిపి ని బంగాళాఖాతంలోకి అన్ని వర్గాలు ప్రజలు కలిపి వేయడానికి ఎదురుచూస్తున్నారని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, రానున్న ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన గ్యారెంటీలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, 20 లక్షల ఉద్యోగాలు యువతకు,బీసీలకు రక్షణ కవచం చట్టం,ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తామని చంద్రబాబు లోకేష్ ఇచ్చిన హామీలను ఘంటాపదంగా అమలు చేస్తారని వెంకటరావు ఆశాభావం వ్యక్తపరిచారు. విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు విల్లూరి రమణబాబు కర్రి మల్లేశ్వరరావు మొల్లి రమణ బొబ్బిలి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు



కడప, జనవరి 6 (తరణం ప్రతినిధి) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు కడప నగరం లో ఉన్న నిర్మల నర్సింగ్ కాలేజీ నందు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం మహిళల హక్కుల రక్షణ మరియు నిబంధనలను వివరించారు, భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరము, లింగ సమానత్వము, లింగ నిష్పత్తిని, లీగల్ సర్వీస్ అథారిటీ ఆక్ట్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాంత, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పి.మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మరియు నిర్మల నర్సింగ్ కాలేజీ సిబ్బంది మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా రాధాకృష్ణ సిల్క్ అండ్ టెక్స్ టైల్స్ ప్రారంభం.

**రూ.2 వేలకు వస్త్రాలు కొన్న వారికి 2 గ్రాముల వెండి నాణెం ఉచితం.**
**ప్రోపరేటర్ ఉప్పు రామచంద్ర.**



మదనపల్లె జనవరి 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లెలో అతిపెద్ద వస్త్ర ప్రపంచమైన రాధాకృష్ణ సిల్క్ అండ్ టెక్స్ టైల్స్ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా దుకాణ యజమానులు ఉప్పు రామచంద్ర, ఉప్పు శ్రీనివాసులు, ఉప్పు గంగాధర్, ఉప్పు సురేష్ మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి రోజు ప్రజలు వస్త్రాలు కొనుగోలు చేయడానికి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంతో షోరూం కిటకిట లాడింది. ఈ సందర్భంగా ఉప్పు రామచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం రాధాకృష్ణ టెక్స్ టైల్స్ నాలుగు అంతస్తులలో వివిధ రకాల డిజైన్ వస్త్రాలతో రూపొందించ బడిందన్నారు. పిల్లలకు, పెద్దలకు, యువతి, యువకులకు అన్ని రకాల వారికి సరసమైన ధరలకే వస్త్రాలు విక్రయించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పెళ్లి పట్టు చీరలు మా ప్రత్యేకత అన్నారు. ప్రారంభ ఆఫర్ కింద రూ.2 వేలకుపైన వస్త్రాలు కొన్న వారికి రెండు గ్రాముల వెండి నాణెం ఉచితంగా అందజేయడం జరుగు తుందన్నారు. ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే పరిమితమన్నారు. అదే విధంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అనేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా రాధాకృష్ణ సిల్క్ అండ్ టెక్స్ టైల్స్ అభివృద్ధికి సంపూర్ణ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మునిసిపల్ కార్యాలయం ముట్టడి

**కార్మికులను బలవంతంగా బయటకు నెట్టిన పోలీసులు**

రాజంపేట. జనవరి. 6 (తరణం ప్రతినిధి) రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా 11వ రోజు శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు పురపాలక కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద కూర్చుని తమకు న్యాయం చేయాలని బిగ్గరగా నినాదాలు చేశారు. పట్టణ ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పోలీసులు, స్పెషల్ ఫోర్స్ తో మునిసిపల్ కార్మికులను బలవంతంగా బయటకు తరలించేందుకు ప్రయత్నించగా పోలీసులకు కార్మికులకు మధ్య కొంతసేపు తోపులాట చోటు చేసుకుంది. అనంతరం పోలీసు బలగాలు కార్మికులను బలవంతంగా బయటకు లాక్కొని వెళ్లారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ను వాహనంలో పోలీస్ స్టేషన్ కు తరలించేందుకు ప్రయత్నించగా కార్మికులు అడ్డుకొని వాహనానికి అడ్డంగా నిలబడ్డారు. కార్మికులను ముందుకు రానివ్వకుండా గేటుకు తాళాలు వేసి పోలీసులు రవికుమార్ ని తమ వాహనంలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్మికులంతా ఏకమై నినాదాలు చేసుకుంటూ పౌరపాలక కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లడంతో రవికుమార్ ను వెంటనే విడుదల చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని తమ న్యాయమైన డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చకుండా న్యాయబద్ధంగా నిరసన తెలుపుతున్న కార్మికులపై పోలీసులతో ఉ



ద్యమాన్ని ఆపాలని చూడడం సరికాదని అన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె ఆగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఓబయ్య, నాయకురాలు లక్ష్మీదేవి, కార్మికులు రమణ, ప్రసాద్, రెడ్డయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు కేంద్రాలుగావున్న ప్రైవేట్ బిఈడి కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**-బిఈడి కౌన్సిలింగ్ మొదలు కాకమునుపే ఇతరరాష్ట విద్యార్థులతో అక్రమ అడ్మిషన్స్.**
**- డిమాండ్ పేరుతో అక్రమాలు**
**- బిఈడి కళాశాలలకు బిల్డింగ్, అధ్యాపకులు, లైబ్రరీ వుండవు.**
**-బిఈడి కళాశాలల పై చర్యలు తీసుకోకుంటే ఆందోళన.**
**- యోగి వేమున విశ్వవిద్యాలయం ఉపకులపతి చింతా సుధాకర్ కు తెలిసినప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు వ్య వ్యవహరిస్తున్న వైనం.**
**-విద్యార్థి యువజనసంఘం నాయకులు డిమాండ్.**

కడప , చిన్న చౌక్, జనవరి -06-(తరణం విలేఖరి)-బీఈడి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కౌన్సెలింగ్ పూర్తికాక మునుపే ఇష్టానుసారంగా మేనేజ్మెంట్ సీట్లు భర్తీచేశారని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,డివైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి వీరనాల శివకుమార్,మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్,సునీల్ కుమార్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్,ఎస్ఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షుడు మనోజ్ లు ఆరోపించారు.నగరంలో సెయింట్ జోసెఫ్ బాలుర పాఠశాలలో వారు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో యోగి వేమున విశ్వవిద్యాలయం పరిధిలో కొనసాగుతున్న బీఈడీ ప్రైవేట్ కళాశాలల కౌన్సిలింగ్ అడ్మిషన్ ప్రక్రియ పూర్తికాకమునుపే మేనేజ్మెంట్ సీట్లు



భర్తీ చేశారని అదికూడా స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలైన ఒడిశా,పశ్చిమబెంగాల్, బీహార్ కు చెందిన విద్యార్థులను చేర్చుకోవడం జరిగిందని అది కూడా ఇష్టానుసారంగా తమకు నచ్చినట్లు ఒక్కోసీటుకు 70 వేల రూపాయల నుండి 90 వేల రూపాయలవరకు ఉన్నత విద్యా మండలి నిబంధనలకు విరుద్ధంగా భర్తీ చేశారని అదేవిధంగా ప్రైవేట్ బీఈడీ కళాశాలలకు కేవలం బోర్డులుకూడా పెట్టలేదని, బిల్డింగ్ లు సైతంలేవని, అధ్యాపకులు,అసలు ఉండరని తనిఖీలకు వచ్చిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారని మండిపడ్డారు.ఇవి తెలిసిన యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి చింతా సుధాకర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు.ఇప్పటికైనా ఆయన స్పందించి మాయ ప్రవేట్ బిఈడి కళాశాలపై విచారణ జరిపి బీఈడీ చేరడానికి స్థానిక అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నారు.

# అంగన్వాడీ అక్కలు హక్కులు అడుగుతే ఎస్మా ప్రయోగించడం దారుణం

**- రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 2 ను ఉపసంహరించుకోవాలి.**
**-ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ బాషా**

కడప జనవరి 06( తరణం బ్యూరో) అంగన్వాడీలకు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుపరచాలని గత 27 రోజుల నుండి శాంతియుతంగా ఆందోళన చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడాన్ని ఆప్ కీ ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. శనివారం తమ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,తాను అధికారం కోసం పాదయాత్రలో తను ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి ఆ హామీలను అమలు చేయకుండా కార్మికుల హక్కులను కాలరాసే విధంగా జీవోలు తీసుకొచ్చి ఉద్యమాలు చేస్తున్నటువంటి అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోమని శాంతియుత నిరసనలు తెలపడం కూడా నేరమేనా? అంగన్వాడీ ఉద్యమం పై వైసీపీ సర్కార్ ఉక్కుపాదం మోపడం దారుణం. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం, సమ్మె కాలానికి వేతనంలో కోత పెట్టడం.. జగన్ నియంత పోకడలకు పరాకాష్ట అని ఆయన అన్నారు. అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీఓ నెంబర్ 2 తక్షణమే ఉపసంహరించుకోవాలి. అంగన్వాడీల ఉద్యమానికి ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలకు బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు, ఎస్మా లాంటి చట్టాలు ప్రయోగించడం వల్ల అంగన్వాడీలు సమ్మె విరమిస్తారని అనుకోవటం పాలకుల భ్రమేనని ఆయన అన్నారు. అంగన్వాడి కార్యకర్తలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా తర్వాత మనుగడ సాధించిన సంఘటనలు లేవని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి సమ్మెను విరమింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.